డిప్యూటీ కమిషనర్‌కు సన్మానం



డిప్యూటీ కమిషనర్ వంశీని సన్మానిస్తున్న గోపిశెట్టి రాఘవేందర్ తదితరులు

మోతీనగర్: అవంతినగర్ కాలనీకి మొదటిసారిగా వచ్చిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వంశీ పైడిపల్లిని సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ శాలువాతో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో రంగప్ప, వజ్రం, మల్లయ్య, నర్సింహులు, రాకేశ్, ప్రతాప్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో సంతృప్తి



నూతన వధువు రాణికి వస్త్రాలు, పుస్తె, మట్టెలు అందజేస్తున్న లక్ష్మణ్ గుప్తా దంపతులు

మోతీనగర్: ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటే ఎంతో సంతృప్తి లభిస్తుందని షణ్మి కన్‌స్ట్రక్షన్ ఎండీ జే లక్ష్మణ్ గుప్తా పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా చౌడాపూర్ మండలం మద్దిమాల్ గ్రామానికి చెందిన కావలి అంజయ్య, నర్సమ్మ కూతురు రాణి వివాహం నిశ్చయం అయింది. అయితే రాణిది నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ నాయకుడు సుగం శెట్టి మహేశ్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న లక్ష్మణ్ గుప్తా దంపతులు శుక్రవారం వధువు రాణిని గాయత్రినగర్ లక్ష్మీ నివాసంలో శుక్రవారం నూతన వస్త్రాలు, పుస్తె, మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి విద్య, వైద్యం వంటి సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు.

నేడు 'డయల్ యువర్ ఆఫీసర్'

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో ఈనెల 16న (నేడు) 'డయల్ యువర్ ఆఫీసర్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ కవిత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి, జీడిమెట్ల, మియాపూర్ 2, హెచ్‌సీయూ, మేడ్చల్ డిపోల ప్రాంతంలోని ప్రయాణికులు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫోన్ 9959226148 నంబర్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించడంతో పాటు సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు.

శ్రీ నల్లపోచమ్మ ఆలయానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న జిల్లా గణేశ్ నేత

ఆల్విన్‌కాలనీ: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఎన్టీఆర్‌నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయానికి జిల్లా గణేశ్ నేత రూ. 20 వేల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశ్, నాగరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

దాసాంజనేయ స్వామికి గదల అందజేత

మోతీనగర్: కబీర్‌నగర్ వాస్తవ్యుడు గోపికృష్ణ, మౌనిక దంపతులు దాసాంజనేయ స్వామి మూలవిరాట్టుకు శుక్రవారం రెండు గదలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు గదలకు పూజలు చేసి స్వామివారి వద్ద ఉంచారు. అనంతరం గోపికృష్ణ, మౌనిక దంపతులను ఆశీర్వదించారు.



గదలు అందజేస్తున్న గోపికృష్ణ, మౌనిక దంపతులు



కార్తీక దీపోత్సవంలో భక్తులు

నియోజకవర్గవ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆయా ప్రాంతాల్లోని ఆలయాలకు క్యూకట్టారు. శివాలయాలు, వైష్ణవాలయాల్లో అభిషేకాలు, అర్చనలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో కుటుంబ సమేతంగా దీపాలు వెలిగించారు. పలు ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



ఆల్విన్‌కాలనీ శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో అర్ధనారీశ్వరుడిగా ..

వైభవంగా కార్తీక పౌర్ణమి

- ఉదయాన్నే ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వ్రతాలు



ఆల్విన్‌కాలనీ శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో పూజలు..



పాండురంగనగర్‌లోని శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతంలో భక్తులు



ఐడీఎల్ చెరువు కొలనుకు తాళాలు వేయడంతో గ్రిల్స్ ఎక్కి ఇబ్బందులు పడుతున్న భక్తులు



పాండురంగనగర్‌లోని శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు







ఆలయాల్లో కార్తీక దీపోత్సవంలో భక్తులు..

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: నేటి బాలలే రేపటి దేశ దశ, దిశ నిర్దేశకులని, చదువుతో క్రీడల్లోనూ రాణించాలని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమతానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడల్లో ప్రతిభ చూపిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా సమతా నగర్ కాలనీ మహిళా విభాగం, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 ఏళ్లలోపు బాలబాలికలకు క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వితాల రాజేశ్వర శర్మ గేయలు, కవితలతో బాలబాలికలను ఉత్తేజ పరిచారు. కార్యక్రమంలో సదాలక్ష్మి, ప్రమీల, ఝాన్సీ, స్రవంతి, మీనాక్షీ, కిరణ్మయి, సుధా అసోసియేషన్ అధ్యక్షుడు లోహిదాస్, కార్యదర్శి నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు రాంచందర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు

అప్రోచ్ రోడ్డు పనుల పరిశీలన

మోతీనగర్: కబీర్‌నగర్ నాలా నూతన అప్రోచ్ రోడ్డు పనులను మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటాచ్ రోడ్డు పూర్తయితే బస్తీలోని ప్రజలకు డ్రెయిన్ వాటర్ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్నారు. అంతేగాకుండా రాకపోకలు కూడా సాఫీగా జరుగుతాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీశ్ చారి, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహేందర్, తదితరులు



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

అల్లాపూర్ డివిజన్ పరిధిలో..

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్‌నగర్ సీ బ్లాక్, డీ బ్లాక్‌లో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్‌లోని బస్తీ, కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, బాబా, సయ్యద్ మహమ్మద్, సలీం పాల్గొన్నారు.

ఇన్‌కాయిన్ సెంటర్ సందర్శన

నిజాంపేట్: ప్రగతినగర్‌లోని ఇన్‌కాయిన్ సెంటర్‌ను బిర్లా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల బిర్లా, బిర్లా సైన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె.ఎం.రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఇన్‌కాయిస్ డైరెక్టర్ బాలకృష్ణనాయర్ తాము అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల బిర్లా మాట్లాడుతూ ఇన్‌కాయిస్ అందిస్తున్న సేవలను బిర్లాసైన్స్ కేంద్రంలో ప్రదర్శించాలని, ఇందుకు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు.



PUBLIC NOTICE

General Public is hereby informed and notified that our clients Aouti Rajkumar S/o Aouti Veerasham and/or others has agreed to purchase the property admeasuring the SCHEDULE OF THE PROPERTY GHMC No 5-2-57 (PTI No. 1140500486), old house number 2-58, admeasuring 102 Sq yards or equivalent to 85.27 Sq. meters, having buildup area of 1740 Sq. feet (consisting of G+1). Bounderies NORTH: NEIGHBOUR'S PROPERTY, SOUTH: 20'-0" WIDE ROAD, EAST: HOUSE No: 5-2-59, WEST : HOUSE No.5-2-58/1, Building situated at Ramalayam Road, Kukatpally village, Under GHMC Kukatpally Circle, Kukatpally Mandal, Medchal-Malkajgiri District, Telangana State, from its lawful owners SALE-CUM-GPA holder through Sri Srilam Vijaykumar Reddy S/o Sri Srilam Ramreddy (Registration deed no. 204/2023) the principal owner K. Laxmi W/o Sri Naini Chandraiah. Any person(s) who claim any right, title or interest in the said property shall forward their objections in respect of the above transaction within a week from the date of publication and if no objections are received, our client may go ahead with the completion of the sale transaction and the objections received if any thereafter shall be deemed to have been waived. Submission Address : H.No: Aouti Rajkumar S/o Aouti Veerasham, H. No : 1-11-216/2, Grumurthy lane, Shyamlal Building, Begumpet, Secunderabad, Hyderabad -016. Cell no. 7383306444.

SRD.KRANTHIKUMAR, Advocate
NAVEENKUMAR KOTHOJU, Advocate
H.No: 4-54, Plot No:11, SITA HOMES, MEERPET, HYD-79.
Cell: 9848860950,
Email:advocatekranthi@gmail.com

సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి



బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు

బాలాగర్: బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రతి కాలనీలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు పేర్కొన్నారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి ఆధార్, ఫొటో సేకరించాలని, వారి సమాచారం అంతా ఇంటి యజమాని దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై అనవసరంగా తిరుగుతూ కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని శాంతి భద్రతలు కాపాడటంలో పౌరులు సహకరించాలన్నారు. అలాగే స్టేషన్ పరిధిలో నాలుగు సెక్టార్లు ఉన్నాయని తెలిపారు.

సెక్టార్ – 1 రాజుకాలనీ, వినాయకనగర్, కల్యాణినగర్, సాయినగర్, ఫూల్‌బాగ్ కాలనీ, పిరోజ్‌గూడ, సత్తిరెడ్డి కాలనీకి సంబంధించి సెక్టార్ ఎస్ఐ సుభాన్, నంబర్ 8712663201.

సెక్టార్ –2 గౌతంనగర్, శోభన కాలనీ, కోమటిబస్తీ, నర్సాపూర్ క్రాస్ రోడ్డు, చిత్తారమ్మ బస్తీ, ఇంద్రానగర్, అమృత్‌నగర్ తండా సెక్టార్ యస్ఐ హాజీమియా, నంబర్ 8712663384.

సెక్టార్ 3,4 ఎస్ఐ. రామ్‌నారాయణ, నంబర్ 8919338941 పరిధిలో రామిరెడ్డినగర్, పద్మారావునగర్, ఐడీపీఎల్ కాలనీ, పాపయ్యయాదవ్‌నగర్, ఏపీహెచ్‌బీ కాలనీ, ఆదర్శనగర్ ఉన్నాయని తెలిపారు. కాలనీల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే సంబంధిత సెక్టార్ ఎస్ఐలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

దారి దోపిడీలకు పాల్పడుతున్న నలుగురి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ: దారి దోపిడీకి పాల్పడుతున్న నలుగురిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 6 మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, డీఐ రవికుమార్ వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బీర్బల్ సింగ్ బీబా, బాగేందర్ సింగ్, గండి మైసమ్మ ప్రాంతానికి చెందిన రవిసింగ్ బౌరీ, దండు నగేశ్ జల్సాలకు అలవాటు పడి దోపిడీ, దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరు మంగళవారం అర్ధరాత్రి కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 1 నుంచి కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌కు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రాంతంలో బైక్‌లపై వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడి ఒకరి నుంచి సెల్‌ఫోన్‌తో పాటు ఒకటిన్నర తులం బంగారు గొలుసును మరొకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కున్నారు. దీంతో ఇద్దరు బాధితులు మురహరి శెట్టి అంకంరావు, శనకుమల వెంకటసురేశ్ బుధవారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. ఈ మేరకు వారిని రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ డయల్ 100కు గానీ, కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ నెంబర్ 8333993413 కు సమాచారం అందించాలని ఏసీపీ శ్రీనివాసరావు కోరారు.



వివరాలు వెల్లడిస్తున్న కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, డీఐ రవికుమార్, దొంగలను అరెస్టు చేసిన పోలీసులు



అయ్యప్ప పడిపూజ



పడిపూజలో రాజ్‌కుమార్, దీక్షాపరులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ బాలాజీ స్వర్ణపురి కాలనీలో గురుస్వామి కొయ్యాడ రాజ్‌కుమార్ తన నివాసంలో శుక్రవారం పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాగుల సత్యం గంగపుత్ర, చక్రపాణి, రమేశ్, ప్రభాకర్ గౌడ్, శ్రీధర్, మల్లేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి విగ్రహ ప్రతిష్ఠ

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలోని పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు బస్తీ అధ్యక్షుడు చెట్ల వెంకటేశ్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సూరారం ఇన్‌స్పెక్టర్ భరత్ కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న ప్రతిష్ఠ అన్నదానం ప్రత్యేక కార్యక్రమాలతో వేడుకలు ముగుస్తాయని తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462